జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 17 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 5



# ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసాలు

- పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక సైబర్ మోసగాళ్లు నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని చెబుతూ పెట్టుబడిదారులను ఆకర్షించి మోసం చేస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కొత్త కంపెనీ లేదా ప్రసిద్ధ సంస్థ పేరు మీద ఇన్నిటిల్ పబ్లిక్ ఆఫరింగ్ ) వస్తుందంటూ తక్కువ ధరలో షేర్లు అందుబాటులో ఉన్నాయని, త్వరగా షేర్లు తీసుకుంటే ఎక్కువ లాభం వస్తుంది అంటూ వాట్సాప్.టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు

మిగతా 2 లో...







# వనభోజనాల సందడిలో మంత్రి పొంగులేటి, మట్టా

- ఆనాడు ఎంపీగా ఆదరించారు, ఈనాడు ఉన్నత స్థితిలో ఉంచారు
- మంత్రి పొంగులేటి
- అందరూ కలిసి సహపంక్తి భోజనం చేయడం అదృష్టం

**సత్తుపల్లి నవంబర్16(ప్రజాజ్యోతి ):** కార్తీక్ మాసం సందర్భంగా పట్టణంలోని ఆర్యవైశ్య, రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో వనభోజనాలను ఆదివారం ఏర్పాటు చేశారు. పట్టణంలోని అయ్యగారి పేట, గౌరి గూడెం రాగా బిఈడి కాలేజ్ ప్రాంగణంలో ఈ వన భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ,సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో శివుడికి అత్యంత ప్రీతికరమైన మాసముగా, మహిళలు ఉపవాసంతో పూజలు చేస్తే ఏది అనుకుంటే అది జరుగుతుందని, అందరూ కలిసి ఒకచోట ఏకాభిప్రాయంగా కూర్చుని , సహపంక్తి భోజనం చేయటం అదృష్టమని, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో అందరూ కలిసి ఆటపాటలతో సందడి చేయటం ఎంతో మనశ్శాంతినిస్తుందని అన్నారు. మీ అందరికీ అండగా ఉంటానని,మీ దీవెనలు మాకు ఎప్పుడు

మిగతా 2 లో...



# ఇందిరమ్మ రాజ్యం తోనే పేదల ఇంటి కల సాధ్యం మంత్రి పొంగులేటి, మట్టా

- పలు ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మంత్రి పొంగులేటి, మట్టా

**సత్తుపల్లి నవంబర్16(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను, నిర్మాణం పూర్తయి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉండటంతో, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం ప్రారంభించారు. పట్టణంలోని 11,22,23 వార్డులలో నిర్మాణం పూర్తయిన ఇండ్లను ప్రారంభించి యజమానులకు పొందే సత్యవతి, ఈశ్వరరావు, కొవ్వూరు వెంకటేశ్వరరావు, విజయలక్ష్మి వారికి నూతన వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ఇంటి కల సాధ్యమయ్యేది ఇందిరమ్మ రాజ్యంలోనే అని,ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారు

మిగతా 2 లో...

# ఆకస్మికంగా ఎమ్మార్వో కార్యాలయంను సందర్శించిన అదనపు కలెక్టర్

**కారేపల్లి, నవంబర్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల రెవిన్యూ కార్యాలయాన్ని ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా ఖమ్మం జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదా బైనమా దరఖాస్తులు, సాదా మైనమా కొరకు నిర్వహించిన గ్రామసభల ఫైల్స్ లను తనిఖీ చేశారు. ఎమ్మార్వోను సాదా బైనమా, గ్రామసభల గురించి అడిగి తెలుసుకున్నారు. సాదా బైనమా దరఖాస్తులు గ్రామసభల నిర్వహణ ఫైల్స్ పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో



ఎమ్మార్వో ఏ. రమేష్, డిటి పి. కృష్ణయ్య, ఆర్ఐ శుభకామేశ్వరి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితమే సాక్ష్యం మంత్రి పొంగులేటి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితమే ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు ఉన్నాయనడానికి తిరుగులేని సాక్ష్యమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి

మిగతా 2 లో...



## ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ మోసాలు

(మొదటి పేజీ తరువాయి...)
బదిలీ చేయించుకుని మోసం చేశారని పలు ఫిర్యాదులు వస్తున్నాయని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.మోసం జరిగే విధానం మోసగాళ్లు పెద్ద కంపెనీ ఐ పి ఓ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్, పాన్ లేదా యూపీఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు.కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారు.జాగ్రత్త సూచనలు ఐ పి ఓ పెట్టుబడి పెట్టే ముందు ఎస్ ఇ బి ఐ లేదా ఎన్ఎస్ఇ, బి ఎస్ ఎస్ ఈ అధికారిక వెబ్ సైట్లో లో ఆ కంపెనీ నిజంగా ఐ పి ఓ నమోదు అయిందో లేదో ధృవీకరించుకోవాలి.సోషల్ మీడియా లేదా వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ఐ పి ఓ ఆఫర్లను నమ్మవద్దు.ఎవరైనా ముందుగా అడ్వాన్స్ పేమెంట్ లేదా రిజిస్ట్రేషన్ ఫీజు అడిగితే డబ్బు పంపవద్దు.

### ♦ నకిలీ ట్రేడింగ్ ప్లాట్ ఫామ్ మోసం

తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా రోజుకు వేలల్లో లాభం 100% రిటర్న్ అంటూ ప్రకటనలు చేస్తారు.మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారు.చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు.విత్ డ్రా చేయాలంటే ట్యాక్స్ సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు.చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారు.ట్రేడింగ్ యాప్ లేదా వెబ్ సైట్ ఎస్ ఇ బి ఐ లేదా ఆర్.బి.ఐ వద్ద రిజిస్టర్ అయిందా అని తప్పనిసరిగా చెక్ చేయండి.గ్యారంటీడ్ రిటర్న్స్ డబుల్ మనీ అని చెప్పేవారిని నమ్మకండి.సోషల్ మీడియా ద్వారా వచ్చే నకిలీ యాప్లు లేదా వెబ్ సైట్ లను ఉపయోగించకండి.ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయండి.

## ఇందిరమ్మ రాజ్యం తోనే పేద ఇంటి కల సాధ్యం మంత్రి పొంగులేటి,మట్టా



(మొదటి పేజీ తరువాయి...)
చాలా త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నందుకు వాళ్ళ అభినందిస్తున్నానని తెలియజేశారు. నిరుపేదలు అభివృద్ధి చెందేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తక్కువ కాలం అయినా ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు వైపు పాలన సాగుతుందని తెలియజేశారు. భవిష్యత్తులో కూడా మిగిలిన వారికి కచ్చితంగా ఇండ్లు మంజూరు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, యూనిస్, నారాయణ వరపు శ్రీనివాస్, దొడ్డా శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు అభిమానులు ఉన్నారు.

# వనభోజనాల సందడిలో మంత్రి పొంగులేటి,మట్టా









(మొదటి పేజీ తరువాయి...)
కావాలని ఆనాడు ఎంపీగా ఆదరించి అభినందించి ఉన్నత స్థితిలో ఉంచారు. ఈనాడు కూడా మీ అందరి సహకారంతో రాష్ట్రంలో ఒక మంచి హోదాతో ఉన్నానని, ఎప్పుడు తలవంచటం లేదని,మీ అందరికీ అండగా ఉంటానని అన్నారు. అనంతరం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ఆర్య వైశ్యులు వాసవి క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని,అవి చాలా మందికి ఉపయోగపడుతున్నాయని, ఇంకా ముందు ముందు కూడా మరిన్ని సేవలు చేయాలని కోరారు. అందరూ కలిసి కూర్చుని సమైక్యవేదికగా ఉండటం వారి సమస్యలను చెప్పుకోవటం, సరదాగా ఆడి పాడి ఆనందంగా ఉండటం మన భోజనం ప్రత్యేకత అన్నారు. అనంతరం రెడ్డి సామాజిక వర్గం,ఆర్యవైశ్యులు ఆటపాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, వందనపు సత్యనారాయణ, కొప్పల ప్రసాద్ రెడ్డి, మందపాటి ప్రభాకర్ రెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, మందపాటి పద్మజ్యోతి, గోలి శ్రీనివాస్ రెడ్డి,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, మహిళలు కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి ప్రజల సంపూర్ణ ఆశీస్సులు





(మొదటి పేజీ తరువాయి...)
పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉద్ఘాటించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నామని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ చిత్తశుద్ధితో అమలు చేస్తుండడం వల్లే అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం నాడు మంత్రి ఇల్లెందు పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి విస్తృతస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పాలన కేవలం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగానే సాగుతోందన్నారు. రూ.3 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన మంత్రి శ్రీనివాస రెడ్డి ఇల్లెందు పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ సుమారు రూ.3 కోట్ల విలువైన పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సత్యనారాయణపురం, నెం. 2 బస్తీ, ఎన్జీవోఎస్ కాలనీల్లో వంతెనల నిర్మాణంతో పాటు, ఆర్ అండ్ ఆర్ కాలనీలో సిమెంట్ రహదారులు (సీసీ రోడ్లు), జంక్షన్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఇల్లెందు సమగ్రాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఇందుకోసం అధిక నిధులు కేటాయిస్తూ పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వాసుపత్రి సేవలు భేష్ ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వ కేంద్రాన్ని (బ్లడ్ స్టోరేజ్ యూనిట్) ప్రారంభించిన మంత్రి, రక్తదాన శిబిర ఏర్పాటును అభినందించారు. గిరిజన, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు.ఆసుపత్రి సేవలు 'భేష్' అని మెచ్చుకున్నారు. అదే సమయంలో, ఆసుపత్రి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఐటీడీఏ పీవో రాహుల్ ను ఆదేశించారు. తక్షణమే ఐసీయూ,ఆపరేషన్ గది, వెయిటింగ్ హాల్ షెడ్ నిర్మాణం చేపట్టాలని, అవసరమైన అంబులెన్స్ ను మంజూరు చేయాలని సూచించారు. ఈ పనుల పురోగతి 15 రోజుల్లో స్పష్టంగా కనిపించాలని తెలిపారు. నూతనంగా నిర్మించ తలపెట్టిన వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పనులను కూడా త్వరలోనే పూర్తి చేయిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల గిరిజన లబ్ధిదారులకు మంత్రి శ్రీనివాస రెడ్డి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్, ఎస్పీ రోహిత్ రాజు, ఆర్ డీవో మధు,ఇతర జిల్లా, నియోజకవర్గ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సామినేని హంతకుల తేల్చేవరకూ పోరాటం

- 19న కాంగ్రెస్, బీజేపే తర పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం
- ప్రజాస్వామ్యవాదులతో కలిసి నిరసన కార్యక్రమాలు
- పోలీసు కార్యాలయాల ముట్టడికి కార్యాచరణ
- డిప్యూటీ సీఎం భట్టీ ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు, రైతుసంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ అధ్యక్ష,కార్యదర్శి, చింతకాని మండలం పాతర్లపాడుకు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య జరిగి నేటికీ 17 రోజులు అవుతున్నా దోషులను తేల్చటంలో పోలీసుశాఖ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఉద్యమ కార్యాచరణ చేపడుతామని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు తెలిపారు. 19వ తేదీన కాంగ్రెస్, బీజేపీతర అఖిలపక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. దీనికి ప్రజాస్వామ్య,ప్రజాతంత్రవాదులతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమస్యను ఇలా వదిలే ప్రసక్తే లేదని,నేరస్తులను అరెస్టు చేసే వరకూ ఉద్యమిస్తామని హెచ్చరించారు.అధికార పార్టీ ఒత్తిడి, ముఖ్యంగా మధిర నియోజకవర్గ శాసనసభ్యులు,ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఒత్తిడి మేరకే విచారణలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు. సామినేని హత్య కేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి తలగ్గి ఎంక్వైరీని ఇలాగే జాప్యం చేస్తే ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.అఖిలపక్షాలు,ప్రజాస్వామ్యవాదులతో కలిసి పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని ప్రకటించారు.కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణ సామినేని కేసు విషయంలో పోలీసు విచారణ కనిపించే నేరస్తులను వదిలి కానరాని వారికోసం అన్వేషణలా సాగుతోందని పోతినేని అన్నారు.హత్య జరిగిన రోజే నేరస్తులు ఫలానా వాళ్లని రామారావు సతీమణి స్వరాజ్యం ఫిర్యాదు చేశారని తెలిపారు.గ్రామానికి చెందిన ఐదుగురు ఈ హత్యా నిందితుల్లో ఉన్నారని ఆమె పిటిషన్ ఇచ్చినా పోలీసులు దానిని పూర్తిగా పక్కన పెట్టేసి రామారావుకు కుటుంబ సమస్యలు ఏమున్నాయి.ఆయనకు పార్టీలో అంతర్గత సమస్యలు ఏమైనా ఉన్నాయా,ఆర్థిక సమస్యలు ఏమున్నాయి,రామారావు కుమారులు,కుమార్తె,మనవళ్లు,మనవరాళ్లు వాళ్లు చదువుకున్న కాలేజీలు, ఆ కళాశాలల్లో శత్రువులు ఎవరున్నారని పోలీసులు విచారిస్తుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు.నేరస్తులు ఫలానా వాళ్లూ అంటే వాళ్లను విచారించకపోగా, హత్య జరిగిన రోజు ఆ గ్రామ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ప్రెస్మీట్లు పెట్టి ఏ తప్పుడు ఆరోపణలైతే చేశారో ఆ ప్రచారాలకు అనుగుణంగా పోలీసు విచారణ సాగుతోందన్నారు. ఇలా ఎన్ని రోజులు పోలీసు విచారణ సాగించినా దోషులు తేలే పరిస్థితి లేదన్నారు. ఇదీ రాజకీయ హత్య అంటే పోలీసు కమిషనర్ ఏమాత్రం సహించలేని పరిస్థితి కనిపిస్తోందన్నారు. జిల్లా అత్యున్నతమైన పోలీసు అధికారే ఇలా ఉన్నారంటే ఏ మేరకు అధికార పార్టీ ఒత్తిడి పనిచేస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. ఈ హత్య వెనుక పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ ఉందని ఎవరంటే వారిపైనే పోలీసు కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించటం సరైన పద్ధతి కాదన్నారు. ఈ రూపంలో విచారణ కొనసాగితే సభ్యసమాజం,ప్రజాస్వామ్యం ఏమవుతుందని ప్రశ్నించారు.తాము చేసిన నేరాన్ని తప్పించుకోవటం కోసం చేసే ప్రచారాన్ని నమ్మి విచారణ సాగిస్తే దోషులను ఎప్పటికీ పట్టుకోలేదని తాము సీపీకి సూచించినట్లు తెలిపారు. ఇప్పటికీ విచారించే పద్ధతిలో మార్పురాలేదన్నారు.తాము పాతర్లపాడు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా పెడదామని భావించే వ్యక్తిని, తమ పార్టీ పూర్తికాలం కార్యకర్తను, తమ పార్టీకి చెందిన రైతుసంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేశు విచారణకు రమ్మని మధిర సీఐ ఫోన్ చేయటాన్ని బట్టి విచారణ ఎంత పక్కదోవ పట్టేలా వెళ్తుందో అర్థం చేసుకోవచ్చని విశ్లేషించారు.నేరస్తుల అరెస్ట్ చేసే దాకా ఉద్యమం ఈ సమస్యను ఇలా వదలకుండా నేరస్తులను అరెస్ట్ చేసే దాకా ఉద్యమించాలని నిర్ణయించుకున్నామని సుదర్శన్రావు అన్నారు. దీనిలో భాగంగానే 19న రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని,ఆందోళనలు,పోలీసు కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు.అజాతశత్రువు,మచ్చలేని మనిషి రామారావు హత్యపై సమాజమంతా స్పందించాలన్నారు. ఈ హత్యాకాండను నిరసిస్తూ అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టే ఆందోళనలను విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, రాష్ట్ర సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన రైస్ మిల్ ప్రారంభించిన మట్టా దయానంద్

- సత్తుపల్లి దినదిన అభివృద్ధి చెందటం ఎంత ఉపయోగం





**సత్తుపల్లి నవంబర్16(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రైస్ ఇండస్ట్రీస్ ను రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ ఇండస్ట్రీస్ యాజమాన్యం పాకలపాటి శ్రీనివాసరావు, వారి పార్ట్నర్స్ కి ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ సత్తుపల్లి ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ అవుతూ,అభివృద్ధి పదంలో ముందు ఉండటంతో ఎంతోమందికి ఉపాధి కలుగుతుందని, దీని ద్వారా నిరుపేదలకు ఉపాధితో పాటు ఆ ప్రాంతం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, సీనియర్ నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్ తదితరులు ఉన్నారు.

## పుస్తకాలకు మించిన స్నేహితులు లేరు

- ఖమ్మం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** పుస్తకాలకు మించిన స్నేహితులు లేరని పుస్తక పఠనం తో విజ్ఞానం లభిస్తుందని ఖమ్మం జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి అన్నారు . జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు . మూడవ రోజు పుస్తక పఠనం గురించి ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు .చినిగిన చొక్కా అయినా తొడుక్కో మంచి పుస్తకం కొనుక్కో ఉంటే నినాదాలతో గ్రంథాలయం నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి కే కరుణ కుమారి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా గ్రంథాలయంలో చదివిన ఎంతో మంది నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు . ఈ గ్రంథాలయ వారోత్సవాలలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , ప్రత్యేక అతిథులు ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల లైబ్రరియన్ పగిడికత్తుల విజయకుమార్ ,తెలుగు అసోసియేట్ ప్రొఫెసర్ డా. నిర్మల కుమారి , ఉమెన్స్ కాలేజీ లైబ్రరియన్ మల్లేశం , కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ ఏఆర్ సత్యవతి , అసోసియేట్ ప్రొఫెసర్ ఆశా కుమారి , జైన్ గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ , ఎస్ లలిత కుమారి , సుమలత ,విజయ కుమారి ,నాగలక్ష్మి ,రవిబాబు భూక్యా బాబు , సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

## విశ్వబ్రాహ్మణ సంఘ ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం విజయవంతం



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలం రామన్నపేట స్థానిక మామిడి తోటలో తెలంగాణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజనలు మరియు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత విశ్వబ్రాహ్మణులు పాత్ర చాలా ముఖ్యమని తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత్ చారితో సహా చాలామంది అమరులు అయ్యారు, విశ్వబ్రాహ్మణులకు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అనేక రకమైన గుత్తి నైపుణ్య కార్యక్రమాలను శ్రీకారం చుట్టింది అని, ఆయన అన్నారు. ముఖ్య నాయకులు పద్మాచారి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం కానుంచి కూడా విశ్వబ్రాహ్మణులు పోరాటం విశ్వనీయమని తగిన గుర్తింపు మాకు కేటాయించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ,కేసోజు వీరాచారి, బచ్చల పద్మాచారి,దేచ్చినాల,రామాచారి,వాసుదేవచారి,రామాచారి,నాగేశ్వరరావు తాటికొండ రవీంద్ర చారి మురళీమోహన్,చిత్తోజ్ రమేష్ చిన్నోజు పుల్లయ్య,కృష్ణమాచారి కుటుంబ సమేతంగా పిల్లలు పెద్దలు, ఆటపాటలతో సంబరాల నడుమ డీజేతో నృత్యాలు కొనసాగించారు.

## మధిరలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు

- పత్రికా స్వేచ్ఛను కాపాడండి: ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు GV అరుణ్





**మధిర ప్రజా జ్యోతి :** జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మధిర ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన జాతీయ పత్రిక దినోత్సవం కార్యక్రమాన్ని మధిర ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు GV అరుణ్ మాట్లాడుతూ భారత దేశంలో మొదటిసారిగా 1966లో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పాటు జరిగిందని సమాజంలోని ఫోర్త్ ఎస్టేట్ అయినా పత్రికలకు స్వేచ్ఛ ఉన్నప్పుడే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ దిశగా ప్రతి ఒక్కరు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని అధికారులు ప్రజాప్రతినిధులు పత్రికలకు స్వేచ్ఛని ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సూచించారు. అనంతరం జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మధిరలో గత కొంతకాలంగా సీనియర్ జర్నలిస్టులుగా పని చేస్తున్న జీవి, నాళ్ళ శ్రీనివాసరావు, కాకరపర్తి శ్రీనివాసరావు ల ను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షు వంగూరి గోపి, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శులు బాణాల శంకరాచారి కార్యవర్గ సభ్యులు కొంగల విజయ్, మోహన్ రావు, విజయ భాస్కర్, బట్ట గోవిందరాజు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఐదుగురి పై కేసు నమోదు.
- రూ.23500 నగదు, 3సెల్ ఫోన్లు, బైక్ స్వాధీనం.
- ఎస్సై, బి గోపి.




**కారేపల్లి, నవంబర్ 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలంలో సూర్యా తండా శివారులో పేకాట స్థావరంపై కారేపల్లి పోలీసులు ఆదివారం దాడులు జరిపినట్లు ఎస్సై బి గోపి విలేకరులకు తెలిపారు. సూర్యా తండా సమీపంలో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మాకు అందింది.మా సిబ్బంది తో కలసి పేకాట స్థావరంపై దాడిచేశాము. పేకాట ఆడుతున్న వారినుంచి రూ.23500 నగదు, మూడు సెల్ ఫోన్లు, ఒక బైక్ ను స్వాధీనం చేసుకున్నాము. పేకాట ఆడుతున్న వారిలో ఇద్దరు పరార్ కాగా ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని అయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది ఓంకార్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు. పేకాట ఆడుతున్న వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృషితో కారేపల్లిలో పెద్ద ఎత్తున రోడ్లు

- ఇమ్మడి తిరుపతిరావు.



**కారేపల్లి, నవంబర్ 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామంలో సుమారు రెండు కోట్లతో సి సి రోడ్లు నిర్మాణానికి నిధులు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మంజూరు చేయించారని కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు . కారేపల్లి లో బీసీ కాలనీలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కారేపల్లి లోని రోడ్ల నిర్మాణం కొరకు రెండు కోట్ల నిధులు మంజూరు చేయించారు. అందులో భాగంగా గ్రామంలోని అన్ని రోడ్డు నిర్మాణం చేపట్టామని రోడ్లు నాణ్యతగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్మించాలని కాంట్రాక్టర్ కి ఆయన సూచించారు. అడగగానే రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోగర శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో సీసీ రోడ్లకు శంకు స్థాపన చేసిన మేదర టోని



**కారేపల్లి, నవంబర్ 16, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం బీసీ కాలనీలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కాంగ్రెస్ నాయకులు మేదర టోనీ చేపట్టారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో అంతర్గత రోడ్లు సరిగా లేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ దృష్టికి తిరిగి తీసుకెళ్లగా వెంటనే ఆయన స్పందించి కారేపల్లిలోని అంతర్గత రోడ్ల నిర్మాణం కొరకు రెండు కోట్ల నిధులు మంజూరు చేయించారు వాటితో ఈరోజు రోడ్ల నిర్మాణాలు ప్రారంభించామని ఆయన అన్నారు. కారేపల్లి అంతర్గత రోడ్డు నిర్మాణం కొరకు అడగగానే నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదర్ టోనితోపాటు బీసీ కాలనీ ప్రజలు, యువత తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో

# లైట్ వెయిట్ జ్యువెలరీ షో ప్రారంభం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్థానిక మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో లైట్ వెయిట్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు . ఈ షో నవంబర్ 15 నుండి నవంబర్ 24 వరకు ఉంటుందన్నారు . మన ఖమ్మం ప్రజల కోసం ప్రత్యేకంగా మగువల అందాన్ని మరింత మైమరిపించే లైట్ వెయిట్ గోల్డ్ అండ్ డైమండ్స్ ను మరియు ఫ్రీకాయ్స్ జ్యువలరీ కలెక్షన్స్ ను మన ముంగిట తీసుకొచ్చారు . సరికొత్త డిజైన్స్ రోజువారి ఉపయోగానికి పర్ఫెక్ట్ లైట్ వెయిట్ మోడల్స్ లు పెళ్లిళ్లు , ఫంక్షన్ , గిఫ్టింగులకు ప్రత్యేకంగా ప్రదర్శించడం జరిగింది . 18kt (క్యారెట్) జ్యువలరీ ఈ షోలో ప్రత్యేకమైన ఆకర్షణంగా నిలుస్తుంది అన్నారు .స్టైల్ , ఎలాగన్స్ ఆర్టిస్ట్ ఈ ఫెస్టివల్ సీజన్ కి మే మెరుపు మా జ్యువలరీ తోనే సాధ్యమన్నారు . ఇంకా ఆలస్యం చేయడం ఎందుకు ! వెళ్దాం రండి ! అన్నట్టు చెప్పడం మారిచి పోయాను . మన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ లో కొనుగోలు చేసిన ఆభరణాలకి ఒక సంవత్సరం పాటు ఉచిత ఇన్సూరెన్స్, లైఫ్ టైం ఫ్రీ మెయింటినెన్స్ సౌకర్యం ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ ఎమ్ విష్ణు , అసిస్టెంట్ స్టోర్ హెడ్ నిహాద్ ఎం ,స్టోర్ మేనేజర్ కిషన్ రావు ,అసిస్టెంట్ సేల్స్ మేనేజర్ విష్ణు , విజయ్ , కస్టమర్ రజిత ,శృతి ,సఫియా , రుక్షణా , అప్సనా పాల్గొన్నారు.

## పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం

- ప్రజల విశ్వాసాన్ని పొందిన పత్రికా రంగం
- తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి
- ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జాతీయ పత్రికా దినోత్సవ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ప్రజాస్వామ్య దేశంలో పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకం అని, బ్రిటిష్ కాలం నుండి పత్రికా రంగం ప్రజల విశ్వాసాన్ని పొందిందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా చిర్రా రవి, గుద్దేటి రమేష్ బాబు లు మాట్లాడుతూ అనాదిగా పాత్రికేయ రంగం సమాజానికి మార్గదర్శకంగా ఉండి వారు అందిస్తున్న వార్తలు పత్రిక రూపంలో ప్రజల మన్నులను పొందుతున్నాయని అన్నారు. 1966లో జస్టిస్ జె.ఆర్ ముధోల్కర్ నేతృత్వంలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పీసీఐ) ఏర్పడిందని, అదే ఏడాది నవంబరు 16 నుంచి ఇది పని చేయడం ప్రారంభించిందని, ఏటా ఇదే తేదీన 'జాతీయ పత్రికా దినోత్సవం'గా కొనసాగుతూ వస్తుందని అన్నారు.జర్నలిస్టులు బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జర్నలిస్టులకు స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, జర్నలిస్ట్ నాయకులు కూరపాటి నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు,ఎస్.డి యాదగిరి, శ్రీధర్,రోజా,ఉల్లోజు రమేష్, పెంటి వెంకటేశ్వర్లు, పులి శ్రీనివాస్,ఉపేందర్, కొండల్, కెమెరామెన్ శంకర్, శంకర్, పానకాలరావు,జీవన్ రెడ్డి, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిసిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఆదివారం రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, నియోజకవర్గానికి సంబంధించిన ప్రజా సమస్యలు,ప్రభుత్వ పథకాల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రజలకు మరింత సేవ చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం పని చేస్తోందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ ప్రాంత అభివృద్ధి కి పెద్ద పీఠ వేసే యువ నాయకుడు అని అన్నారు.సమావేశంలో పలు స్థానిక నేతలు..కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి కాపలా దారుడు మృతి



**సత్తుపల్లి నవంబర్16(ప్రజా జ్యోతి ):** ప్రమాదవశాత్తు ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన పిల్లి ఆనంద రావు (36) చెరువు కాపలా విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం సాయంత్రం 05:30 గంటలకు కాపలా కాస్తూ ప్రమాదవశాత్తు చెరువులో పడిపోయాడు. అక్కడ బాగా లోతు ఉండటంతో,ఊపిరాడక మృతి చెందాడు. చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతుడని బయటకు తీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య మణి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భూ భారతి సమస్యలకు పరిష్కారం ఇంకెప్పుడు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు
- రబీ సీజన్ బోనస్ విడుదల చేయాలి
- జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానం లో భూ భారతి చట్టం తీసుకువచ్చిన భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు.మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్ లో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం సంఘం డివిజన్ అధ్యక్షుడు బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన ఆదివారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ... తమ సాగు భూములకు పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో తహశీల్దార్ కార్యాలయాలు చుట్టూ రైతులు ప్రదక్షిణలు చేస్తున్నార న్నారు. పేర్లు, విస్తీర్ణం తప్పుల సవరణలు కోరిన రైతులతో పాటు,సాదా బైనామా దరఖాస్తు చేసుకున్న రైతులు,పట్టాదారు పాస్ పుస్తకాలు కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే భూ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లాలో పంట నష్టపరిహారం అందించాలని,కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పత్తి కొనుగోలు కోసం ప్రవేశపెట్టిన నిబంధనలు సడలించి రైతులకు మద్దతు ధర ఇచ్చి పత్తిని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రబీ సీజన్ లో కొనుగోలు చేసిన సన్న ధాన్యం బోనస్ ఇప్పటి వరకు విడుదల చేయలేదన్నారు.బోనస్ నగద ఖమ్మం జిల్లాలోనే 63 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉందని రైతులకు వెంటనే బోనస్ జమ చేయాలని డిమాండ్ చేశారు.రబీ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో యూరియా సరఫరా లో ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి రమేష్,డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరరావు,డివిజన్ నాయకులు మల్లెల సన్మతరావు,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,తోట వెంకటరెడ్డి,బింగి రమేష్,తూళ్లూరు నాగేశ్వరరావు,కొప్పుల ఉపేందర్,జక్కంపూడి కృష్ణ, ఉపేందర్ రెడ్డి,యనమద్ది లెనిన్, భూక్యా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కులను కాలరాస్తున్న పాలకులు

- జిల్లా రాజకీయ శిక్షణ తరగతులలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అనసూయ, మంగ.



**తిరుమలాయపాలెం, నవంబర్ 16, ప్రజా జ్యోతి :** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) ఖమ్మం జిల్లా స్థాయి రాజకీయ తరగతులు తిరుమలయపాలెం మండలం పిండిప్రోలు అనూష గార్డెన్ లో జరిగాయి సంఘం బిగిపిడికిలి జెండాను జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి ఆవిష్కరించారు అనంతరం ఉద్యమంలో మరణించిన మహిళ అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ సంతాప తీర్మానాన్ని జిల్లా కార్యదర్శి వై. జానకి ప్రవేశపెడుతూ క్లాసులు జరిగాయి. ఈ క్లాసులను ఉద్దేశించి సంఘము రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అనసూయ, మంగ పాల్గొని మాట్లాడారు జాతీయోద్యమంలో మహిళా హక్కుల గురించి, మహిళలలు ఎదురుకుంటున్న సమస్యలు, పాలకుల వెతిరేక విదనాలు, గురించి మాట్లాడినారు. ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరకాల లక్ష్మక్క వై. జానకి జిల్లా నాయకులు బింగి సుధా, కల్పనా, కవిత, రేవతి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లంబాడ సోదరుల వన సమారాధన కార్యక్రమం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని జమలాపురం గ్రామంలో ఆదివారం లంబాడీల వనభోజన కార్యక్రమం శివాలయం సమీపంలో గల మామిడి తోటలో తండా నాయక్ భూక్య బాలాజీ నాయక్ కార్ భారీ మూడ్ బాలాజీ నాయక్ మోతాదు నునావత్ లక్ష్మణుడు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా సాంప్రదాయాన నృత్య ప్రదర్శనలు ఆటలు మరియు పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు వచ్చిన తండా ప్రజలకు లాటరీ పద్ధతి ద్వారా గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతిగా సీనియర్ కామర్స్ అధ్యాపకులు భూక్య గోపీనాయక్ (బెండి) వ్యవహరించారు ఈ కార్యక్రమంలో శివకుమార్ నాయక్ వెంకటేష్ నాయక్ కోటయ్య నాయక్ తండా పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వన సమారాధనలో పాల్గొన్న డాక్టర్ బానోతు చంద్రావతి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** కార్తీక వన సమారాధన లో భాగంగా కమ్మ కులస్తులు ఖమ్మం నగర పరిధి స్థానిక గొల్లగూడెం రోడ్ లో గల చెరుకూరి మామిడి తోటలో ఆదివారం కార్తీక వనమాస సమారాధన కార్యక్రమం ఆ సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోతు చంద్రావతి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్తీక వనభోజన సమారాధన మన సంస్కృతి, సాంప్రదాయాలకు గౌరవ సూచికంగా ప్రత్యేకతలని ఇలా అందరూ ఒకే చోట కూడి అటువంటి సాంప్రదాయాన్ని కొనసాగించినందుకు ఆనందంగా ఉందని,అందరి కుటుంబాలు ఒకచోట ఆనందంగా గడపడానికి వారితో అనుబంధాలు మెరుగుపరుచుకోవడానికి,అనురాగాలు దృఢపరుచుకోవడానికి వన సమారాధన ప్రత్యేక కార్యక్రమంగా నిలుస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఇతర నాయకులతో కలిసి భోజనాలు చేశారు.

# మడుపల్లిలో విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

- కెవిఆర్ హాస్పిటల్ అధినేత కోటా రాంబాబు



**మధిర ప్రజా జ్యోతి :** మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామం లో కె.వి. ఆర్ జనరల్ & ఎమర్జెన్సీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనదని నిర్వాహకులు ప్రముఖ వైద్యులు డా. కోట రాంబా బు తెలిపారు. జనరల్ సర్జరీ విభా గం నుండి డా.కోట రాంబాబు స్త్రీ ప్రసూతి శస్త్ర చికిత్స, ఇన్ఫెర్టిలిటీ నిపుణురాలు డా.U హర్షిత జనరల్ మెడిసిన్ విభాగం నుండి డా. P ఉమా శంకర్ వైద్యసేవలు అందించగా గర్భిణీ స్త్రీలు, వివిధ సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బీపీ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులు దాదాపు 20 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవ వినియోగించుకున్నారు అని తెలిపారు అవసరమైన వారందరికీ ఉచితంగా పొట్ట స్కానింగ్ మరియు ఈసీజీ రక్త పరీక్షల్లో చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా కె.వి.ఆర్ జనరల్ అండ్ ఎమర్జెన్సీ హాస్పటల్ నందు 24 గంటలు అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యులు అందుబాటులో ఉంటున్నారని వైద్య సేవలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ వైద్య శిబిరంలో శీలం వీర వెంకటరెడ్డి వేల్పుల బుజ్జి అయిలూరిఉమా మహేశ్వర్ రెడ్డి కంభం శివకృష్ణ, విజయ్ రాజారావు, దేవా పాల్గొన్నారు.

# వనసమారాధనలతో కళకళలాడిన కూసుమంచి

- ఆట పాటలతో అలరించిన చిన్నారులు
- సంబరాల్లో మునిగిపోయిన మహిళలు

**పాలేరు ఆర్.సి నవంబర్ 16 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండల కేంద్రంలోని శివాలయం దగ్గర శర్మ మామిడి తోటలో కార్తీక మాసం సందర్భంగా కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్యవైశ్యుల వన సమారాధన ఘనంగా, కన్నుల పండువగ నిర్వహించారు. కూసుమంచి మండల కేంద్రం నుంచే కాక కూసుమంచి మండలంలోని అన్ని గ్రామాల నుంచి ఆర్యవైశ్య కుటుంబాలు పెద్ద సంఖ్యలో తరలి రావడంతో వైభవోపేతంగా కార్యక్రమం జరిగింది. ఆర్యవైశ్య కుటుంబాలు పిల్లాపాపలతో, కుటుంబ సమేతంగా పాల్గొని సందడి చేశారు.ఉదయం 8.00 గంటలకు గోపూజ, అనంతరం జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతంలో 100 మంది దంపతులు (జంటలు ) పాల్గొన్నారు. తదుపరి వనభోజనాలు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు దగ్గర ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య కుల పెద్దలు మాట్లాడుతూ.. ఇలాంటి కార్యక్రమాల వల్ల ఐక్యత నెలకుంటుందని, ఆధ్యాత్మిక, సామాజిక భావనలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి కూసుమంచి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, సెక్రటరీ ఓలేటి కోటేశ్వరరావు, కోశాధికారి దేవశెట్టి నరసింహారావు, మాజీ మండల అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ,అర్వపల్లి నాగేశ్వరరావు,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కొత్తూరు కిషోర్, వర్తక సంఘం అధ్యక్షుడు చోడవరపు కృష్ణారావు, ఆర్యవైశ్య కుల పెద్దలు శిరంగి వెంకటేశ్వర్లు, బోనగిరి రాజేంద్రప్రసాద్, అర్వపల్లి రామకృష్ణ, జనార్ధన్, బూర్లె వేలాద్రి,బోనగిరి నరసింహారావు, కూసుమంచి మండల ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నారు.





# చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ అధ్యక్షుడిగా వడ్డే వెంకటేశ్వర్లు గెలుపు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా లో నూతనంగా నిర్వహించనా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎలక్షన్లో ఖమ్మం రూరల్ మండలం పోలిశెట్టిగూడెం గ్రామ వాసి వడ్డే వెంకటేశ్వర్లు చాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ అధ్యక్షుడిగా గెలుపొందారు, ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఛాంబర్ ఆఫ్ కామర్స్ దిగుమతి శాఖ సర్వ సభ్యులు కునా గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు, శాఖ నాయకులు, పాల్గొన్నారు.